RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 347 పేజీలు : 7 వెల: రూ : 2 మంగళవారం , 07- మే 2024

# బీజేపీ పాలనలో అచ్చేదిన్ కాదు: కేసీఆర్



నిజామాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ పాలనలో అచ్చేదిన్ కాదు.. చచ్చేదిన్ వచ్చిందని కేసీఆర్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.నిజామాబాద్‌లో పోయినసారి బీజేపీ ఎంపీని గెలిపించారు. ఏమన్న లాభం జరిగిందా..? ఏకాణా పని కూడా కాలేదు కదా..? నేను సీఎం అయినప్పుడు మోదీ ప్రధాని అయ్యారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యే ముందు ప్రధాని అయిన తర్వాత ఒక వంద యాభై నినాదాలు చెప్పారు. ఒక్కటన్న నిజమైందా..? సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అయిందా..? కాలేదు కానీ దేశ్ కా సత్య నాశ్ అయింది. మేకిన్ ఇండియాలో, డిజిటల్ ఇండియాలో ఏమైనా వవచ్చిందా..? బేటీ బచావో బేటీ పడావో అన్నారు. కానీ దేశంలో మహిళల మీద అత్యాచారాలే. బాలికలకు రక్షణకు లేకుండా పోయింది. అచ్చేదిన్ వచ్చిందా..? రాలేదు కానీ సచ్చేదిన్ వచ్చింది. పెట్రోల్, డిజీల్ ధరలు పెరిగాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అన్నాడు. కానీ రెట్టింపు కాలేదు. వికసిత్ భారత్ అయిందా..? జన్ ధన్ యోజన్ వల్ల ఏమన్నా లాభం అయిందా..? మీకు నిజామాబాద్ వాళ్లకు పైసలు వచ్చాయని తెలిసింది. నిజమేనా..? నేను ప్రధాని అయితే ఇంటికి 15 లక్షలు ఇస్తా అని మోదీ అన్నాడు. నిజామాబాద్‌లో బీజేపీ ఎంపీ ఉన్నందుకు 30 లక్షలు, 15 లక్షలు వచ్చాయా..? పదిహేను లేదు పాస్ లేదు అంత వట్టిదే గ్యాస్ అని కేసీఆర్ మండిపడ్డారు.కేసీఆర్ చనిపోయే వరకు నా గుండెలోల్లో నిజామాబాద్ ఉంటది మోదీ గోదావరిని తీసుకుపోయి తమిళనాడుకు ఇస్తా అంటున్నాడు. యుద్ధం చేద్దామా..? మన గోదావరి మనకే ఉండాలి. ఆ నది మీద నీళ్ల హక్కు మనకు ఉండాలి. ఆ హక్కు కావాలంటే నిజామాబాద్ పులి బిడ్డ బాజిరెడ్డి గెలవాలి. ఈ గ్యాస్ గాళ్లు గెలిస్తే.. ఉన్న గోదావరి ఊసిపోతది. గులాబీ జెండా ఎత్తిన నాడు నా వెంట నిజామాబాద్ జిల్లా ప్రజలు ఉండి జడ్పీ స్థానాన్ని గెలిపించారు. కేసీఆర్ చనిపోయే వరకు నా గుండెలోల్లో నిజామాబాద్ ఉంటది. ఉద్యమాన్ని ఆకాశానికి ఎత్తింది కూడా ఈ గడ్డనే. నేను మీ బిడ్డగా చెప్తున్నా.. బీజేపీ ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర చేతుల కట్టుకుంటారు. మన హక్కుల కోసం నోరు మెదపరు అని కేసీఆర్ దుయ్యబట్టారు.వరద కాల్వను నాశనం చేశారు ప్రతి జిల్లాకు నవోదయ ఇవ్వాలని 150 ఉత్తరాలు రాస్తే ఒక్క నవదోయ కూడా ఇవ్వలేదు. ఒక్క పాఠశాల ఇవ్వని మోదీకి ఎందుకు ఓటు వేయాలి. మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదు. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని మోదీకి ఎందుకు ఓటేయాలి. బీజేపీ వాళ్లు గెలిస్తే ఏం రాదు.. ఒకసారి ఆలోచించాలి. నిజామాబాద్ జిల్లా ఒకప్పుడు బంగారం జిల్లా. కాంగ్రెస్, టీడీపీ హయాంలో పూర్తిగా ఎండబెట్టారు. నిజాం సాగర్‌ను మునగొట్టారు. గుత్ప- అలీసాగర్ ప్రాజెక్టు రాలేదు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజాం సాగర్‌ను మల్లన్న సాగర్‌కు లింక్ చేసుకున్నాం. కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయి. శ్రీరాం సాగర్ పునరుజ్జీవం ప్రాజెక్టు పెట్టుకున్నాం. వరద కాల్వను రిజర్వాయర్‌గా చేసుకున్నాం. ఈ ముఖ్యమంత్రి వచ్చాక వరద కాల్వను నాశనం చేశారు. కరెంట్ కోతలు ఉన్నాయి. కానీ కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ బ్రహ్మాండగా ఇస్తున్నామని అంటున్నారు. అదంతా తప్పు అని కేసీఆర్ మండిపడ్డారు.

## తెలుగు రాష్ట్ర ప్రజలకు గుడ్ న్యూస్..

### భానుడి భగభగలు నుంచి ఉపశనం.. మరో రెండు రోజులు వర్షాలు



తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాలో సెడన్‌గా వాతావరణం మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల వర్షం పడింది. జనగామ, ములుగు జిల్లాల్లో వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. ఏటూరు నాగారం బుల్లయ్య అనే రైతు, కోడూరులో అజయ్ అనే రైతు పిడుగుపాటుతో మృతి చెందారు. రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామంలో లేగదూడ మృతి చెందింది. అటు ఆంధ్రప్రదేశ్‌లో పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు మూడు రోజులుగా చిత్తూరు జిల్లాలో వాతావరణం మారిపోయంది. తిరుమలలో భారీ వర్షం కురిసింది. భారీ వర్షం దాటికి తిరుమల వీధులు జలమయం అయ్యాయి. దర్శనానికి వెళ్లే భక్తులు కొంత ఇబ్బందిపడ్డారు. రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఎండలతో వణికిపోతున్న ప్రజలకు వాతావరణ శాఖ గూడ్ న్యూస్ చెప్పింది. మరో మూడు రోజుల్లో ఏపీలో వర్షాలు కురుస్తాయని తెలిపింది.ఇవాళ శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. మరో వైపు తెలంగాణకు కూడా వర్ష సూచన ఉంది. తెలంగాణలో ఇవాళ్టి నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.ప్రధానంగా ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు ఉండొచ్చని, గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

## ఈసీ కీలక నిర్ణయం..

### ఏపీ కొత్త డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తా..



పోలింగ్‌కి సరిగ్గా వారం రోజుల ముందు ఆంధ్రప్రదేశ్‌లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఫిర్యాదులు అందడంతో ఎన్నికల సంఘం ఏపీ డీజీపీపై బదిలీ వేటు వేసింది. అంతేకాదు, ఎలాంటి ఎన్నికల బాధ్యతలు అప్పగించొద్దని ఆదేశించింది. ఈ క్రమంలో.. ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జ్ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి శంఖబ్రత బాగ్చీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత డీజీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించిన కొన్ని గంటల్లోనే.. కేంద్ర ఎన్నికల సంఘం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కొత్త డీజీపీగా హరీష్ కుమార్ గుప్తాను నియమించింది. ప్రస్తుతం హెూమ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న హరీష్ కుమార్ గుప్తా.. 1992 క్యాడర్ కు చెందిన ఐపిఎస్ అధికారి. హరీష్ కుమార్ ను కొత్త డీజీపీ గా ఎంపిక చేసిన సిఇసి.. తక్షణమే బాధ్యతలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో వెంటనే ఏపీ డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా బాధ్యతలు స్వీకరించారు.ఏపీ డీజీపీ.. అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఫిర్యాదులు మేరకు.. ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన్ను వెంటనే విధుల నుంచి రిలీవ్ కావాలని ఆదేశించింది. అంతేకాకుండా.. ఆయనకు ఎలాంటి ఎన్నికల బాధ్యతలు అప్పగించొద్దంటూ సూచించింది.డీజీపీ పోస్టు కోసం ముగ్గురు డీజీ ర్యాంక్ స్థాయి అధికారుల జాబితాను పంపించాలని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు సీఎస్ ముగ్గురు డీజీ ర్యాంకు అధికారుల జాబితా పంపారు. సీనియార్టీ జాబితాలో ఉన్న ఐపీఎస్ అధికారులు ద్వారకా తిరుమలరావు (ఆర్టీసీ ఎండీ ), మాదిరెడ్డి ప్రతాప్, హరీశ్‌కుమార్ గుప్తా పేర్లను సిఫార్సు చేయగా హరీశ్‌కుమార్ గుప్తాను ఈసీ ఎంపిక చేసింది.

## బ్రెజిల్‌లో వర్ష బీభత్సం..



### వరదల ధాటికి 78 మంది మృతి

భారత్‌లో ఎండలు దంచికొడుతుంటే.. విదేశాల్లో మాత్రం వర్షాలు ముంచెత్తుతున్నాయి. తాజాగా బ్రెజిల్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు వరదలు పోటెత్తాయి. దీంతో అక్కడ జన జీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఈ వర్షాలకు రియో గ్రాండ్ డొ సుల్ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తాయి. దీంతో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ 78 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 105 మంది గల్లంతైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. వరదలకు 155 మందికిపైగా గాయపడినట్లు పేర్కొంది. సుమారుగా లక్ష మందికిపైగా ప్రజలు నిరాశ్రయులైనట్లు తెలిపింది. ఉరుగ్వే, అర్జెంటీనాకు సరిహద్దున ఉన్న రాష్ట్రంలోని దాదాపు 500 నగరాల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మందిని వరదలు ప్రభావితం చేసినట్లు వెల్లడించింది.వరదల కారణంగా పలు నగరాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రధాన వంతెనలు ధ్వంసమయ్యాయి. వర్షాల కారణంగా కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. చాలా ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్, సమాచార వ్యవస్థలు స్తంభించిపోయాయి. సుమారు నాలుగు లక్షల మందికిపైగా ప్రజలు అంధకారంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టింది. సైన్యాన్ని కూడా రంగంలోకి దించింది.

## బిహార్‌లో బీజేపీ అడ్రస్ గల్లంతు : తేజస్వి యాదవ్

బీ జే పీ



లక్ష్యంగా బిహార్ మాజీ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ విమర్శలు గుప్పించారు. తేజస్వి యాదవ్ సోమవారం విలేకరులతో మాట్లాడారు. గతంలో మహాకూటమి ప్రభుత్వం కులగణన అనంతరం బీసీలు, దళితులు, ఆదివాసీల రిజర్వేషన్ పరిమితిని 75 శాతానికి పెంచిందని గుర్తుచేశారు.కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఈ విషయం ఎందుకు ప్రస్తావించరని ఆయన ప్రశ్నించారు. కాషాయ పాలకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ఈ విషయం ప్రజలకు అర్థమైందని అన్నారు. బిహార్ నుంచి బీజేపీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని చెప్పారు. విపక్ష ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# పాత నేరస్థుడు గజదొంగ వెంకటరమణ అరెస్ట్






**-21 తులాల బంగారం కేజీ వెండి అభరణాలు, లక్షన్నర నగదు స్వాధీనం**

ఉప్పల్, మే 6( వాస్తవ తెలంగాణ ): మేడ్చల్ జిల్లా పోచారం ఐటి కారిడార్ పీఎస్ పరిధి జోడిమెట్లలో వెంకట రమణ(50) అలియాస్ శ్రీను అనే గజ దొంగను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 21 తులాల బంగారం, 1కేజీ వెండి ఆభరణాలు, లక్షన్నర నగదు స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్ లోని మల్కాజ్గిరి ఏసీపీ కార్యాలయంలో సోమవారం మల్కాజ్గిరి డిసిపి పద్మజ రెడ్డి, మల్కాజ్గిరి ఏసీపి చక్రపాణి తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. పోచారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇంటి దొంగతనాలు పై ఫిర్యాదులు అందాయి.ఫిర్యాదు ప్రకారం పోచారం, ఘట్కేసర్ పోలీసులు సుమారు 200 సీసీటీవీ కెమెరాలు పరిశీలించి నిందితుడిగా వెంకటరమణ అని గుర్తించాము.జీడిమెట్ల ప్రాంతంలో వెంకటరమణ సంచరిస్తుండగా పోలీసులు అదుపులో తీసుకున్నారు. పోలీసుల ఇన్వెస్టిగేషన్ లో వెంకటరమణ పై ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో సుమారు 250 తనపై కేసులు కలవు అని నిర్ధారణ అయినట్లు తెలిపారు. తెలంగాణలో సుమారు 100కు పైగా కేసులు గలవు. ఇప్పటికే అనేక మార్లు దొంగతనాల కేసులపై జైలుకి వెళ్లి వచ్చిన అతని బుద్ధి మారలేదని పోలీసులు తెలిపారు. విజయవాడకు చెందిన వెంకటరమణ, తన 20 ఏటా బాలానగర్ లోని జీడిమెట్లకు వచ్చి స్క్రాప్ షాపులో పనిచేస్తూ అక్కడే ఉండే జనగామ కి చెందిన మహిళను వివాహమాడి జీవనం కొనసాగించేవాడు, అలా జీవనం కొనసాగిస్తూ దొంగతనాలకు పాల్పడే వాడు, ప్రస్తుతం జనగామలో ఉంటున్న వెంకటరమణ ఈ మధ్యకాలంలో ఆరు దొంగతనాలకు పాల్పడినారు. అందులో పోచారం పిఎస్ లో మూడు కేసులు, ఘట్కేసర్ పీఎస్ ఒక కేసు, సిద్దిపేట పీఎస్ లో రెండు దొంగతనం కేసులు కలవు. 21 తులాల బంగారం, కేజీ వెండి, లక్షన్నర రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నాము.. మీడియా సమావేశం అనంతరం నిందితుడు వెంకటరమణని రిమాండ్ కి తరలించారు.

# ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దతు



ఉప్పల్, మే 6 ( వాస్తవ తెలంగాణ ): ఇండియా కూటమి మల్కాజ్గిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి గౌస్ సోమవారం కలిసి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని ఓడించాలని మతసామరస్యాన్ని కాపాడాలని మైనార్టీలందరూ కాంగ్రెస్ కు ఓటెయ్యాలని పిలుపునిచ్చినారు. ఇండియా కూటమి ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రి అయితే రిజర్వేషన్లు రద్దు చేసి తీరుతారని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ సిపిఎం కార్యదర్శి భీష్మాచారి సభ్యులు పాల్గొన్నారు

# ఉప్పల్ లో కేటీఆర్ రోడ్ షో తో కార్యకర్తల్లో మరింత ఉత్సవం పెరిగింది





**– గ్రేటర్ బారాసా నాయకులు సాయి జన్ శేఖర్**

నాచారం, మే 6 (వాస్తవ తెలంగాణ ): నాచారం డివిజన్ లో జరుగుతున్న బూత్ కమిటీ ప్రచారాలను సోమవారం గ్రేటర్ బారాసా నాయకులు సాయి జన్ శేఖర్ పర్యవేక్షించారు. నాచారంలో మొత్తం 45 బూతులకు సుమారు 300 మంది కార్యకర్తలు గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ ఉప్పల్ లో జరిగిన కేటీఆర్ రోడ్ షో తో కార్యకర్తల్లో ఉత్సాహం మరింతగా పెరిగిందని సాయి జెన్ శేఖర్ అన్నారు. మల్కాజ్గిరి గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నాచారం డివిజన్లోని ప్రతి ఓటర్ ను కలిసేందుకు నాయకులు, కార్యకర్తలు, విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు

# మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలి



**-బలవంతంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పడం మంచి పద్ధతి కాదు**

**-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నర్సాపూర్ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో ఉన్నందున నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బలవంతంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మేడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేరినట్టుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్వార్థపు రాజకీయాలు చేయడం మంచిది కాదని అలా అనుకుంటే మేము కూడా చేయగలమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు మన్సూర్, సింగయపల్లి గోపి, రమణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బోగశేఖర్, బాబ్యానాయక్, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఇంటింటి ప్రచారంలో రఘునందన్ రావు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా. సదాశివపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సదాశివపేట 13వ వార్డు బిజెపి అభ్యర్థి రఘునందరావు గెలిపించాలని మోడీ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది దేశం కోసం ధర్మం కోసం భారతీయ తత్వాన్ని సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బిజెపి నాయకులు తోట చంద్రశేఖర్ పటేల్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది శ్రీశైలం యాదవ్ పట్లోళ్ల సంగమేశ్వర్ శ్రీకాంత్ రాజు కోడూరు శ్రీకాంత్ పోలా ఎంకన్న శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరి లో గులాబీ జెండా ఎగరడం ఖాయం: కేటీఆర్



– రోడ్ షోలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే





**బండారి లక్ష్మారెడ్డి**

**-విజయవంతమైన ఉప్పల్ నియోజకవర్గం లో కేటీఆర్ రోడ్ షో**

ఉప్పల్, మే 6 ( వాస్తవ తెలంగాణ ): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్ చౌరస్తా లో కేటీఆర్ రోడ్ షో లో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఎన్నికల ఇంఛార్జి ఎండీ. జహంగీర్ , చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మాజీ కార్పొరేటర్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చింది కష్టాలు తెచ్చింది. 24 గంటలు కరెంటు పోయింది తాగునీటి సమస్య వచ్చింది. ఇన్వర్టర్లు జనరేటర్ల కాలం వచ్చింది. సెంట్రల్ గవర్నమెంట్ ఫ్లై ఓవర్ నిర్మాణం వంటి పనులు, తీసుకున్న ఉప్పల్ కారిడార్, అంబర్ పేట ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు నత్త నడకన నడుస్తున్నాయి. మతం పేరు మీద రాజకీయం దేవుని అడ్డం పెట్టుకొని రాజకీయం చేసేది బీజేపీ.తెలంగాణలో 10, 12 సీట్ల లో బీఆర్ఎస్ ని గెలిపించండి రాబోయే ఆరు నెలల్లో కేసీఆర్ రాష్ట్ర రాజకీయాన్ని శాసిస్తారు. కేసీఆర్ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి గుడి కట్టినారు ఆధునిక దేవాలయాలు నిర్మించారు. నిత్యవసర సరుకులు అన్ని ఫిరమయిందంటే కారణం మోడీ, పార్లమెంట్ లో మన గలం వినిపించాలంటే, మన ఎంపీ లను గెలిపించాలి. అహకారంతో విర్రవీగుతున్న కాంగ్రెస్ బుద్ధి చెప్పాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని పార్లమెంటు కు పంపాలి. వద్దురో కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారు. ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు. రేవంత్ సర్కారు ఒక్క జాబ్ నోటిఫికేషన్ అయినా వచ్చిందా? మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజలు ఆలోచించాలి. అసలైన మార్పంటే ఏంటో చూపాలి. కేసీఆర్‌కు అండగా నిలబడాలి. 6 గ్యారంటీలు అమలు చేయడం చేతకాక తిట్లు, దేవుడిపై ఒట్లు, హిందువుల ఆస్తి ముస్లింలకు పంచుతారని బీజేపీ దుష్ప్రచారం చేస్తోంది.

రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేస్తోంది. ఒకర్నొకరు తిట్టుకుంటూ బీఆర్ఎస్ పార్టీని నిందిస్తున్నారు.

కాంగ్రెస్ ఓట్లు అడిగేముందు ఆరు గ్యారెంటీ లు, ఎన్నికల హామీల గురించి మాట్లాడాలి. 2014 బడే భాయ్ మోసం చేసిండు.. 2023 చోటే భాయ్ మోసం చేసిండు. జిల్లాల్లో ప్రజలు మోసపోయిన్రు.. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఏదో చేస్తారనుకున్నారు. ఇప్పుడు హైదరాబాద్‌లో పరిస్థితి ఏమైంది.. కొత్త పెట్టుబడులు తెచ్చే మొఖం లేదు.. ఉన్న కంపెనీలే తరలిపోతున్నాయి. మెడల పేగులు వేసుకుంట.. జేబుల కత్తెర పెట్టుకుంట అని అంటాడు.. ముఖ్యమంత్రి అట్ల మాట్లాడుతాడా? లంకె బిందెలు ఉన్నాయకున్నా అంటాడు? లంకె బిందెల కోసం పచ్చి దొంగలు కదా తిరుగేది? ఈరోజు నిర్మల్ లో రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీ లలో ఐదు గ్యారంటీలు అమలు చేసినమంటూ సిగ్గులేకుండా అబద్ధాలు చెప్తుండు.మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రం లో ఉన్నాను. ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకున్నాను. ఇప్పుడు కేసీఆర్ ఆశీర్వదించి నాకు మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ గా పోటీ చేసే అవకాశం ఇచ్చారు. దయచేసి ఒక్క అవకాశం ఇచ్చి, ఆశీర్వదించండి.భారీ మెజారిటీతో గెలిపించండి. ఎందుకంటే మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజల మీద ప్రేమ లేని వారికి, పరిపాలన అంటే తెలియని వాళ్లకు, ఎక్కడో హుజురాబాద్ , తాండూరు లో ఉండే వాళ్లకు, కరోన కష్ట కాలంలో ప్రజలను పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులను నమ్మొద్దు అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంను అద్భుతంగా అభివృద్ధి చేసినది కేసీఆర్ ,హైదరాబాదును విశ్వనగరంగా తీర్చి దిద్ది, ప్రపంచ పటంలో నిలిపినది కేటీఆర్ , హైదరాబాదులో 10 ఏళ్ల ముప్పై ఆరు ఫ్లైఓవర్లు కట్టినారు. ఎల్బీనగర్, ఉప్పల్ లో స్కై వేలు అండర్ పాసులు నిర్మించారు. ఆరు గ్యారెంటీ లలో ఐదు గ్యారంటీలు అమలు చేసినమంటూ సిగ్గులేకుండా అబద్ధాలు చెప్తుండు.మే 13 న జరిగే మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎం ప్యాడ్ లోని సీరియల్ నెం. 4 పై నొక్కి కారు గుర్తుకి ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు మహిళలు,అభిమానులు, తదితరులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# నివేదిత సాయన్న గెలుపు ఖాయం





**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, మే 6 (వాస్తవ తెలంగాణ ): కంటోన్మెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిక సాయన్న గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా



సోమవారం తిరుమల గిరి లోని చిన్న కమేల లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలుకు నోచుకోలేదని కాలయాపన చేస్తూ సమయం గడుపుతున్నారని, గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేయబడ్డాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమయం నుండి గత 20 ఏళ్లుగా ఎంతో పటిష్టమైన పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుందని పార్టీ కోసం కష్టపడి పనిచేసి నిస్వార్థంగా సేవలందించే గొప్ప నాయకత్వం బీఆర్ఎస్ పార్టీలో ఉందని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు కంటోన్మెంట్ లో మరో సారి గులాబీ జెండా ఎగరడం పక్క అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెచ్ బి కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ ,ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం చర్చిలో ప్రార్థనలు






ఉప్పల్, మే 6 ( వాస్తవ తెలంగాణ ): కాంగ్రెస్ పార్టీ మల్కాజ్ గిరి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఎన్నికల ఇంచార్జి సురేందర్ రెడ్డి ,అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం గణేష్ నగర్ లోని బీర్ షేబా ఏజీ చర్చ్ లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చర్చి 35వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాస్టర్లు జీకే బాబు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు రోడ్ షో కి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలి



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మధు మంగళవారం రోజున రోడ్ షో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింగరావు గౌడ్ మాజీ ఎంపీటీసీ రేఖల కృష్ణ గౌడ్ తెలిపారు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రంగయపల్లి నుండి మనోహరాబాద్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని రంగాయపల్లి వద్ద ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రసంగిస్తారని తెలిపారు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హాజరవుతారని తూప్రాన్ మనోహరాబాద్ మండలాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు హాజరు కావాలని వారు కోరారు విలేకరుల సమావేశంలో జావేద్ ,దశరథ, రమేష్ గౌడ్, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మెదక్ పార్లమెంట్ స్థానంపై బిజెపి జెండా ఎగరవేయాలి.

సంగారెడ్డి వాసు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : మెదక్ పార్లమెంట్ నుంచి బిజెపి జెండా ఎగరవేయాలని కన్నడ కోలార్ ఎంపీ మునుస్వామి అన్నారు. బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా దళిత సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు సమావేశంలో అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు జగన్ నాయకులు పాల్గొన్నారు. జగన్ మాట్లాడుతూ



మోడీ చేస్తున్నటువంటి కార్యక్రమాలకు ముందు చూపుగా బిజెపికి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సునీతా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాగారం కాంగ్రెస్ నాయకత్వం.

### ప్రతి వర్డ్ లొ విస్తృత ప్రచారం

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు , వర్డ్ కౌన్సిలర్లు ,కార్యకర్తలు నిర్విరామంగా, విస్తృతంగా వర్డ్ లలో ప్రచారాన్ని చేస-ున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు. నాగారం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్నా పథకాల ద్వారా ప్రజల్లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ మిగితా పార్టీల కంటే అధిక మెజారిటీ వస్తుంది అని నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు.



# భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మునిసిపల్ / శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని శివమ్మా కాలనీ కి చెందిన వంద మంది కాలనీ వాసులు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీ లో జాయిన్ అయ్యారు . ఈ కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్, పాండుగౌడ్, కయిత నరసింహులు, సిద్దయ్య, జె.నరసింహులు, గిరి, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, బాలస్వామి, మహేష్, వాలి నాగేశ్వరరావు, దుర్గేష్, నవీన్ కుమార్, సతీష్, బుచ్చయ్య, కనకరావు, కె.పుష్పలత, శివలిలా, రమేశ్వరి, ప్రమీల, పుష్పలత, సబితా, నందిని, రేణుక, కృష్ణవేణి, బాలమని, సురేఖ, ద్రౌపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో భాగంగా వాకార్స్ తో ముఖాముఖి ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోని పి ఆర్ నగర్ పార్కు లో సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు , మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో ముఖ్య నాయకులతో కలసి మల్కాజిగిరి బి.ఆర్.ఎస్. పార్టీ యం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కొరకు వాకర్స్ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మూసాపేట్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సి. హెచ్.సత్యనారాయణ, ఎన్.సత్యం, రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గున్నారు.

# చేవెళ్ల లో కాంగ్రెస్ గెలుపు తథ్యం : జెడ్ పి టి సి సంతోషరాజు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ వికారాబాద్ :చేవెళ్ల నియోజకవర్గం వికారాబాద్ నియోజకవర్గం లోని తోరమామిడి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జడ్పిటిసి సంతోష మాట్లాడుతూ మాట్లాడుతూ చేవెళ్ల లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని, బిఆర్ఎస్ బిజెపి పార్టీని చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్సీసీఎల్ అధ్యక్షులు కొత్తపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హౌసింగ్ బోర్డ్ నిర్మాణం

### పెద్ద ఎత్తున మహిళాలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : కూకట్ పల్లి నియోజకవర్గంలో పలువురు మహిళ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అల్పాదయ వర్గాలు ఫేస్ 2 లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనిషా రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు ఫోర్త్ ఫేస్ లోని వెంచర్ 2 లో నెలకొన్న సమస్యలను ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించిరు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణలో స్థిర పడిన 26 కులాలను అన్యాయంగా ఓసి జాబితాలో చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి ఆకర్షితులై శెట్టి బలిజ ఉద్యమ నాయకురాలు



ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సతీష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల చెందిన పలువురు మహిళా నాయకురాళు ్ర పుష్ప వేణి, కృష్ణ కుమారి, దేవి, పద్మ, లక్ష్మి వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 26 కులాలకు చెందిన వారిని అన్యాయంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఓసి కులాల్లో చేర్పించడం మూలంగా తమకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో చేరిన 26 కులాల పోరాట నాయకురాలు ధనలక్ష్మి తెలిపారు కార్యక్రమంలో కోఆర్డినేటర్ సంధ్యారాణి ,టి ప్రవీణ్ కుమార్ , డివిజన్ అధ్యక్షురాలు రజిత, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, మేకలు మైకల్, రాజేష్ గౌడ్, అప్పారావు, సూరిబాబు , అనిల్ రెడ్డి, శేషగిరిరావు, నితీష్ గౌడ్, సుందరి, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి రాజంపేటలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం.



సంగారెడ్డి వాసు తెలంగాణ న్యూస్ ప్రతినిధి తీమాణిక్యం : మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధకు మద్దతుగా సంగారెడ్డి పట్టణం లోని రాజంపేటలో ఆ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. కాంగ్రెస్ను గెలిపిస్తే 6 గ్యారంటీలు అమలు అవుతాయని ఆ పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఉన్నంతకాలం కాంగ్రెస్ గవర్నమెంట్ ను ఎవరు ఆపలేరని మంచి పథకాలు ప్రజల్లోకి వస్తా-యని వారు ఇంటింటా ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కసిని రాజు నాయకులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బీపీ పటేల్ లక్ష మెజారిటీతో గెలవబోతున్నారు

### జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి

వాస్తవ తెలంగాణ న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్ :సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి పార్లమెంట్ ప్రబాది గంగారెడ్డి గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి 17 సీట్లు గెలుస్తామని అందులో జహీరాబాద్ కూడా గెలుస్తామని దేశం కోసం మోడీ మోడీ కోసం జనం జహీరాబాద్ కోసం బిబి పాటిల్ గెలవాలని సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పటేల్ లక్ష మెజార్టీతో గెలుస్తాడు అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి. అసెంబ్లీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి. మండల అధ్యక్షులు రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు



# బి ఆర్ ఎస్ గడప గడప ప్రచారం లో జిల్లా గణేష్ నేత

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ )కూకట్ పల్లి మునిసిపల్ / శేర్లింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు



ఇంటింటి ప్రచారంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు గాంధీ ఆదేశాలతో ఆల్విన్ కాలనీ ఫేస్2, ఆదిత్య నగర్, రాఘవేంద్ర కాలనీ, సాయి నగర్ వెస్ట్, కాలనీలో ప్రచారంలో సంబంధిత కాలనీ అధ్యక్షులు కృష్ణ రావు కట్ట శ్రీను రాజేష్ చంద్ర కాశీనాథ్ యాదవ్ చిన్నాల శ్రీను తదితరులతో కలిసి పాల్గొన్న డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రభుత్వం ఏర్పరిచినప్పటికీ స్థానికంగా ప్రజల మనసును దోచుకోలేకపోయింది దీనికి కారణం తీవ్ర త్రాగునీటి సమస్య కరెంటు సమస్య పారిశుద్ధ్య కార్మికుల లోపం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లో తులం బంగారం ప్రతి మహిళకు 2500 భృతి ప్యాసింజర్ ఆటో ఉన్నవారికి 12000 చేయూత నిరుద్యోగుల 4000 భృతి , రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ ఇలాంటి కీలకమైన హామీలను మూడు నెలల్లో ఇస్తానని మాట ఇచ్చి అవి నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎలక్షన్ లో ప్రజల గట్టి గుణపాఠం చెప్తారు అల్విన్ కాలనీ డివిజన్ లో కొంతమంది నాయకులు మభ్యపెట్టి ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ నాయకుల కాంగ్రెస్ లో చేర్చుకోవడం జరుగుతుంది కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విధేయులుగా ఉంటూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వబోతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు ప్రచారంలో భాగంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇండియా కూటమి అభ్యర్థి మెదక్ పార్లమెంట్ నుంచి నీలం మధు భారీ మెజారిటీతో గెలిపించాలి సి.పి.ఐ

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా .సదాశివపేట ఇండియా కూటమిబలపర్చిన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ పార్టీ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించడం జరిగింది ఈ సందర్భంగా సి.పి.ఐ.జిల్ల కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ షఫీ సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారం చేపట్టి పది



సంవత్సరాలవుతున్నప్పటికీ ఈ దేశ అభివృద్ధి ఎక్కడ జరగలేదన్నారు మతోన్మాదం ప పెచ్చు పెరిగిపోయింది నిరుద్యోగం మరింత ఎక్కువైపోయింది సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోడీ ఉన్న ఉద్యోగం కూడా. తొలగించారు ఉద్యోగులందరిని రోడ్లపైకి వచ్చే విధంగా తయారు చేశారు యూపీ బీహార్ లాంటి రాష్ట్రాలలో అక్కడ మైనార్టీలు ఎస్సీ ఎస్టీల బీసీ ల పైన నిత్యం ఏదో ఒక సాకు తోఅత్యాచారం జరుగుతూనే ఉన్నాయి మణిపూర్ సంఘటన ఒక ఉదాహరణ దేశం సిగ్గుపడే.సంఘటన అది అయిన కేంద్ర ప్రభుత్వం కు ఎలాంటి చలనం రాలేదు పైగ దేశాన్ని మతాలవారీగా కులాల వారిగా విభజించిపలించాలి బీజేపీ కుట్రల్ని మనం అడ్డుకోవాలి. మొత్తం మీద మరోసారి బీజేపీ 400 వందల సీట్లు కావాలని అడుగుతున్నారు అంటే వారికి అనుకూలం ఉన్న మనువాద రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడమే బిజెపి లక్ష్యం అందుకని ఈ దేశం ప్రజాస్వామ్యం చాలా ప్రమాదంలో ఉంది దాని కాపాడుకోవాల్సిన అవసరం మనందరి పన ఉంది అందుకే ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి కేంద్రంలో అధికారులు చేపట్టాలంటే మెదక్ పార్లమెంట్ నుండి నీలం మధు గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని మీ అందరికీ సిపిఐ విజ్ఞప్తి చేస్తుంది ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పూలమ్మ లక్ష్మీ రాజమ్మ బి పాషా వహీదా రహిమా సీమ అసలు లక్ష్మి పోచయ్య యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో అభివృద్ధి సాధ్యం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా: సదాశివపేట పట్టణంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఓదెలు. మాణిక్ రావు ఆధ్వరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు మోడీ హయా%శీ%లో దేశ అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ అధికార మిస్తే దేశాన్ని అప్పులపాడు చేస్తారని బిజెపి నేత తోటి చంద్రశేఖర్ విమర్శించారు కార్యక్రమంలోకార్యకర్తలు పాల్గొన్నారు



# ఖేడ్ పట్టణంలో సురేష్ షెట్కార్ గెలుపు కై ముమ్మరం ప్రచారంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో : జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని నారాయణఖేడ్



పట్టణం లోని భవాని మందిరం నుండి భశ్వేశర్ చౌక్ గుండా అంబేడ్కర్ చౌక్ వరకు నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్న నారాయ-ణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతు.. నన్ను మరియు కాంగ్రెస్ పార్టీ ఎలా అయితే నమ్మి మమ్మల్ని గెలిపించారు.అలాగే పార్లమెంట్ కి జరుగుతున్న ఎన్నికల్లో మన ముద్దుబిడ్డ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ అధిక మెజారిటీ తో గెలిపించి జహీరాబాద్ పార్లమెంట్ కి పంపిందం అని పిలుపునిచ్చారు.ఇతర పార్టీ ల దొంగ మాటలను నమ్మవద్దని , గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మన నాయకుడు రాహుల్ గాంధీ గారు పేదల సంక్షేమ తమ ధేయంగా పెట్టుకొని పని చేస్తున్నారని అన్నారు .గతంలో సురేష్ షెట్కార్ నారాయణఖేడ్



నియోజకవర్గం నుండి 50 వేల మెజారిటీ వచ్చిందని ఇప్పుడు దానికంటే ఎక్కువ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్ షెట్కార్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్,మండల అధ్యక్షుడు తహెర్,యూత్ కాంగ్రెస్ నాయకులు జీవన్ రాథోడ్,మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి,ముంతాజ్ , మాజీ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ పటేల్ , మండల నాయకుల రమేష్ చౌహన్ , కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టేక్మా ల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్





వాస్తవ తెలంగాణ న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్ :ఆందోల్ మండల కేంద్రమైన టేక్మాల్ లో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శ్రీ దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు గారి ఆదేశాల మేరకు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గారికి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించాలి అని కోరారు టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లిన హస్తం గుర్తుకు ఓటు వేసి మన ఎంపీ సురేష్ షెట్కర్ గారిని గెలిపించుకోవాలని ప్రజలు కోరుతున్నారు అని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మన ఎంపీ సురేష్ షెట్కార్ గారిని గెలిపించుకుంటేనే మన నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోవచ్చు నని అన్నారు ఓటు వేసే ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వృధా కాకుండా మన జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ గారిని గెలిపించుకోవాలని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ తెలిపారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులునిమ్మ.రమేష్, పట్టన కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్,ఎంపీపీ కోఆప్షన్ మెంబర్ మాజర్,మాజి సర్పంచ్ పాపయ్య,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీచర్ సుధాకర్ , శుభేదార్. మాన్ కిషన్,కాంగ్రెస్ నాయకులు ,ఆశీలి విద్యాసాగర్,విట్టల్ గౌడ్ ,దనం, శ్రీదర్ పంతులు శివమల్లయ్య,దండు కాంతం,పట్నం రాజు,సోలాపురం రాజు,శివగౌడ్, తిమ్మిగారు, శంకు,ఎల్లప్ప, దండు అశోక్, ఏళ్లపేట విఠల్,అంబేస్,సుభాష్,సజ్జత్, చాకలి బాగయ్య, యాదయ్య పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరిపూర్,చేపూర్ కాలనీ గ్రామ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక





ఆర్మూర్ మే 06, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మండలం హరిపూర్, చేపూర్ కాలనీ గ్రామ%శీ% సోమవారం నాడు గ్రామంలోని వివిధ కుల సంఘాలు ఏకమై గ్రామ అభివృద్ధి కొరకై ప్రతి సంఘం నుంచి ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులు చొప్పున కుడి నూతన గ్రామ అభివృద్ధి కమీటి ఎన్నుకోవటం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు సుంకపాక రవి, క్యాషియర్ జొరిగే నవీన్ కుమార్ ,సెక్రటరీ పోష గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కొరకు మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధిలో మా వంతు పాత్ర పోషిస్తామని వారు ఈ సందర్భంగా తెలపడం జరిగింది. అధ్యక్షులు సుంకపాక రవి, క్యాషియర్ జొరిగే నవీన్ కుమార్ ,సెక్రటరీ పోష గౌడ్ ముఖ్య సలహాదారులు శ్రీరామ్, ఆనంద్, గోస్కే సత్తెయ్య కమిటీ సభ్యులు పి. శ్రీకాంత్, బి. జానీ, దామోదర్, ఎల్లయ్య, గంగాధర్ ఎన్నుకోవటం

# పోలింగ్ కేంద్రాల ను పరిశీలించిన అదనపు ఎస్పీ





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లా చౌటకూర్,, శివంపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను అదనపు ఎస్పీ సంజీవరావు ఆర్డిఓ పాండు సోమవారం పరిశీలించా రూ. పోలింగ్ కేంద్రాలలో ఉన్న సౌకర్యాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు సిబ్బందికి పలు సూచనలు చేశారు చౌటకూర్ తాసిల్దార్ ఈశ్వర్ రాని తదితరులు పాల్గొన్నారు. పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అందరికీ తెలిసి ఉంది కదా అని అదనపు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు మంచినీటి సౌకర్యం ఎండలకు టెంట్లు ముఖ్యంగా కావాల్సినయని వారికి వివరించారు.

# జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబీ పాటిల్ ను గెలిపించండి





వాస్తవ తెలంగాణ న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్ : ఆందోల్: అల్లాదుర్గం. బిజెపి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జైరాబాద్ ఎంపీ అభ్యర్థి కి ఓటు వేయాలని అభ్యర్థించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని, వేరే పార్టీలతో అభివృద్ధి శూన్యమని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. జహీరాబాద్ ఎంపీగా బిబి పాటిల్ ను గెలిపించుకొని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రాంతం అభివృద్ధి సాధించుకుందామని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం బిజెపి మండల ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, రెడ్డిపల్లి అధ్యక్షులు గోపాల్ మైనార్టీ నాయకులు మౌలానా తదితరులుపాల్గొన్నారు

# రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షెట్కార్



**పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ సమక్షంలో బీజేపీ మరియు బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ చేరికలు**

వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ స్వగృహంలో సోమవారం శంకరంపేట్ మండలంలోని గొట్టి ముక్కల గ్రామానికి చెందిన సుమారు 50 మంది బిఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీ నుండి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షెట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మధు సుధన్ , మాజీ సర్పంచులు మరియు సీనియర్ నాయకులు నారా గౌడ్ , సంగమేష్ సెట్ , రాజేందర్ గౌడ్ , పెర-ంమాళ్ గౌడ్ , జైపల్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ జహంగీర్ ,మాజీ సర్పంచ్ రవీందర్ , మాజీ ఉప సర్పంచ్ సాయిలు , వార్డ్ సభ్యులు భూమయ్యా , అగమయ్యా ,బేతయ్య ,కిషన్ , బాబాగౌడ్ వేణు ,రఫీ ,వెంకటేశం మరియు మండల గ్రామ స్థాయి నాయకులు

# ఓటు హక్కువినియోగించుకోండి ప్రజాస్వామ్యంలో ఓటేవజ్రాయుధం యువనాకడు నరేష్ చారి



వాస్తవ తెలంగాణ న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్ ఆందోల్ టేక్మాల్ : డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కు అవకాశాన్ని జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించుకొని ఓటు శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూ ర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు నరేష్ చారి అన్నారు గ్రామీణ ప్రాంతాలలో య-ంవతి యువకులు ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించి ఓటింగులో పాల్గొనేందుకు కృషి చేయాలని కోరారు ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువతి యువకులు కొత్త ఓటర్లు ఉత్సహంగా ఓటింగులో పాల్గొనాలని తెలిపారు ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం అని తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునేందుకు ఈ ఓటు కీలకం కానుంది అన్నారు

# కల్ల బొల్లి మాటలు చెప్పి అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ గద్దెనెక్కింది సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా. సదాశివపేట మండలం మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మద్దతుగా సదాశివపేట మండలం ఇశ్రు తాబాద్ గ్రామాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ నమూనా తో ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి ఎలా ఓటు వేయాలో అవగాహన కల్పించి , కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు చింతా ప్రభాకర్ కామెంట్స్. ఈ గ్రామం నుంచి గత అసెంబ్లీ ఎన్నికల్లో నాకు మెజారిటీ ఇచ్చారు. అదేవిధంగా ఎంపీ ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డి గమెజారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయిందికాంగ్రెస్ వచ్చింది కష్టాలు వచ్చాయి కాంగ్రెస్ వచ్చింది మనకు వచ్చే సంక్షేమ ఫలాలు రావట్లేదు ఈ అబద్ధాల కాంగ్రెస్ పై పోరాటం చేయాలంటే ఎంపీ కూడా నాకు తోడై ఉ ండాలి. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి. బీఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీ..గంగా ,జమున తహసిల్ సంస్కృతిని సంప్రదాయాన్ని కాపాడింది పార్టీ బీఆర్ఎస్ దేశంలో ఎక్కడ లేని విధంగా మౌజ-ములకు, ఇమామ్లకు గౌరవ వేతనం ఇచ్చి ఆదుకున్నాం.. కాంగ్రెస్ ప్రభుత్వం మౌజములకు, ఇమామ్లకు రూ. 12000 ఇస్తామని చెప్పి రూ.5000 కూడా ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రజలు ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేయాలి.కార్యక్రమంలో కోఆర్డినేటర్ కాసాల బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, ఎంపీపీ యాదమ్మ కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్, రాములు, బాబు మీయ, లక్ష్మారెడ్డి, గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలి ఎన్నికల అనంతరం ప్రకటించిన పథకాలను అమలు చేస్తాం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రెండు లక్షల రుణమాఫీ చేస్తాం సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ఎన్నికల తర్వాత అమలు చేస్తామని మెదక్ ఎంపి గా పోటీ చేస్తున్న బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డ నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు మనోహరాబాద్ లో ఇంటింటి ప్రచారం మరియు ఉపాధి హామీ పథకంలో పనులు చేస-ున్న కూలీలకు పేద బిడ్డ నీలం మధుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఎన్నికల తర్వాత కూలీలకు 400 రూపాయలు కూలి ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని అన్నారు ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం 200 యూనిట్ల కరెంటు, రుణ మాఫీ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని





అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు కావాలంటే మెదక్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మదును భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు ఎన్నికల అనంతరం ఉపాధి హామీ కూలీలకు తాగునీటి వసతి కల్పిస్తామని అన్నారు రాష్ట్ర మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లు తాను టిఆర్ఎస్ కు సేవ చేశానని అవినీతి కుంభకోణంలో బిఆర్ఎస్ పార్టీ మునిగిపోతుందని ఎన్నికల తర్వాత అందరూ ముఖ్య నాయకులు జైలుకు వెళ్తారని అన్నారు అవినీతి పార్టీలో తాను ఉండలేక కాంగ్రెస్ పార్టీలో చేరానని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అన్ని పథకాలు అమలు చేస్తారని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వచ్చిందని వారి అవినీతిని కుంభకోణాలను బయటకు తీయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు ప్రకటించిన పథకాలు ఒక్కొక్క పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కృతనిత్యంతో ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు ఎన్నికల తర్వాత పథకాలు అమలు చేస్తారని విశ్వాసంతో పేద బిడ్డ నీలం మధు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పటికీ ఏ ఒక్క పథకం అమలు కాలేదని అన్నారు ఒక్క రేషన్ కార్డు ఒక పెన్షన్ సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారికి ఒక రూపాయి కూడా ఇవ్వలేకపోయానని ప్రజల బాధలను అర్థం చేసుకున్న తాను బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అమలు కావాలంటే పేదల బిడ్డ ఇంటికి వెళ్లిన వారికి తోచినంత సహాయం చేసే పెద్ద మనసున్న వ్యక్తి నీలం మదును ఒక బిడ్డగా ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎమ్మెల్యే నర్సారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తాను సర్పంచ్ గా ఈ గ్రామానికి ఇల్లు నిర్మించుకున్న వారికి ఇల్లు ఇచ్చానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నర్సింగరావు గౌడ్, ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి , మండల వైస్ ప్రెసిడెంట్ విట్టల్ రెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, నాని గౌడ్, నాగిరెడ్డి, జావేద్ భాష, యాదగిరి, శ్రీహరి గౌడ్, వెంకటరెడ్డి, నరేందర్ రెడ్డి, దుర్గ స్వామి, బీసీ సంఘం నాయకులు రవికుమార్, శంకరయ్య, వెంకటేష్, శాలివాహన సంఘం నాయకుడు కుమ్మరి దశరథ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి, కాంగ్రెస్ అబద్ధాలకు పుట్టిన కవల పిల్లలు:మాజీ మంత్రి హరీష్ రావు

నర్సాపూర్, వాస్తవ తెలంగాణ : బిజెపి కాంగ్రెస్ రెండు పార్టీలు అబద్ధాలకు పుట్టిన కవల పిల్లలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం ఆయన విలేకులతో మాట్లాడుతూ 10 సంవత్సరాల బిజెపి 5 నెలల కాంగ్రెస్ పరిపాలన చెప్పడానికి ఏమీ లేదని ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి గ్లోబల్ ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ పై బురద జల్లుతూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ 6 గ్యారంటీలు అమలు చేస్తున్నామని అబద్ధపు మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేసిన గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ వెళ్లి ఓట్లు అడగాలని లేకుంటే అదే గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఓట్లు అడుగుతుందని దీనికి కాంగ్రెస్ నాయకుల సిద్ధమా అని సవాల్ విసిరారు. మెదక్ జిల్లా కీర్తిని ఆకాశానికి ఎత్తి చాటిన కేసీఆర్ ను తిట్టడం సరికాదని పాలన సౌలభ్యం కోసం కేసిఆర్ కొత్తగా జిల్లాలను ఏర్పాటు చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలను రద్దు చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జిల్లాల రద్దును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి 10 సంవత్సరాల పాలనలో తెలంగాణకు మొండి చేయి చూపిందని బిజెపితోనీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గ్లోబల్ ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు జిమ్ముక్కులతో గ్లోబల్ ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ గురించి దుష్ప్రచారం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఇది గుర్తించి తెలంగాణ ప్రజలు నమ్మొద్దని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి పై తప్పుడు వీడియోలు సృష్టించిన బిజెపి



యువ మోర్చా నాయకులపై పటాన్ చెరువు పోలీస్ స్టేషన్ లో ఇప్పటికే కేసు నమోదు అయిందని వారు గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ కోసం పోరాటం చేసి పాటుపడిన బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసమే మెదక్ జిల్లా ప్రజలు తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లాక్ష్మా రెడ్డి, అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, కోఆప్షన్ సభ్యులు మనసూర్, సింగయపల్లి గోపి, జడ్పిటిసి బాబ్యానాయక్, మండల అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు సత్యం గౌడ్, గౌరై వెంకట్ రెడ్డి, శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్యామ మల్లేశు భారీ మెజారిటీతో గెలిపించండి

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి**

రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : బీఆర్ఎస్ భువనగిరిఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంనూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరు మర్తి లింగయ్య కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం రామన్నపేట పట్టణ కేంద్రంలో బిఆర్ యస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పర్యటన తరువాత కార్యకర్తల్లో జోష్ పెరిగిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీగా క్యామ మల్లేశంను గెలిపిస్తే మన నియోజకవర్గ సమస్యలను ఢిల్లీలో వినిపిస్తారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేశం ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి



పోషబోయిన మల్లేశం, నాయకులు కన్నెబోయిన బలరాం, బందెల రాములు, నీల దయాకర్ ,కంభంపాటి శ్రీనివాస్ గౌడ్,బొక్క మాధవరెడ్డి ఎంపీటీసీలు గొరిగి నర్సింహా ,వేమవరం సుధీర్ బాబు ఎండి అమీర్ సాల్వేరు అశోక్ ఎస్.కె చాంద్ జడ సంతోష్ మిర్యాల మల్లేశం లవణం రాము బాలగోని శివ బొడ్డు అల్లయ్య రామిని లక్ష్మణ్ ఎండి అజాజ్ చాలా అమరేందర్ రెడ్డి బాసాని రాజు గాలి రాము

# టీఆర్ఎస్ బిజెపి పార్టీలు చేసింది ఏమీ లేదు

ఖమ్మం వాస్తవ తెలంగాణ: బీజేపీ, బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు బోనకల్ పదేళ్లుగా దేశాన్ని పాలించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం పరిధి బోనకల్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ-సహాయం రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ.. మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలో ఉండి.. అన్నీ నిర్వీర్యం చేశారని, ఈసారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు. రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు. మాది పేదల ప్రభుత్వం: భట్టి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా పరిపాలన సాగుతోందని, ముమ్మాటికీ తమది పేదల ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా తమ విధానాలు ఉంటున్నాయనీ చెప్పారు. బీజేపీ దేశ సంపదను దోచుకుంటో%శీ%దని తెలిపారు. నల్లధనం రప్పించి ప్రతి ఒక్కరి



ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్న ప్రధాని.. ఇంతవరకు ఎందుకు ఆచరణలో చూపలేదని ప్రశ్నించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. తమ పాలనలో 65 లక్షల మందికి రైతుబంధు వేశామని చెప్పారు. కేసీఆర్ దద్దమ్మలు, సన్నాసులు.. అంటూ పెద్ద పదాలను ఉపయోగిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు. ఒకప్పుడు జొన్న చెలతో.. బుడం దోసకాయలతో కనిపించిన భూములు ఇప్పుడు సస్యశ్యామలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నేత జెట్టి కుసుమ కుమార్ , సీనియర్ నాయకులు కోట రాంబాబు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వీరబ్రహ్మేంద్ర పిరమిడ్ ధ్యాన మందిరానికి భూమి పూజ చేసిన పిఎస్ఎస్ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణా రెడ్డి

ఆర్మూర్ మే 06 వాస్తవ తెలంగాణ న్యూస్ :నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం చింతలూరు గ్రామంలో ధ్యాన దంపతులు శోభ సంతోష్ ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర పిరమిడ్ ధ్యాన మందిరానికి 21 లి 21 భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టడం జరిగింది.చింతలూరు గ్రామ అభివృద్ధి కమిటీ వారు పిరమిడ్ ధ్యాన మందిరానికి ఉచితంగా భూమిని కేటాయించడం జరిగింది. గ్రామాభివృద్ధి కమిటీ వారు కేటాయించిన స్థలంలో ఈరోజు పి ఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణా రెడ్డి, ప్రధాన సలహాదారులు బొడ్డు దయానంద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అమరవాజి శ్రీనివాస్, సభ్యులు సాయినాథ్, రాజు హంసలకు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రాకేష్, శంకర్ ధ్యాన బంధువులు పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.నూక కళ్యాణార్థం కొరకు నిర్మిస్తున్న ఈ ధ్యాన మందిరం తొందరలో పూర్తి చేయాలని



# నారాయణఖేడ్ కాంగ్రెస్ గెలుపు తథ్యం



**ఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహీం**

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రహీం మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీని నారాయణఖేడ్ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై పండరి, కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్, బీఎస్పి నాయకులు

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : మండలంలోని దుబ్బాక



గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీఎస్పి పార్టీ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి దుబ్బాక ఎంపిటిసి మధూరి జ్యోతిరామచందర్ రావు ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ మారిన నాయకులకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుళ్ళ పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో బిఎస్పి మండల అధ్యక్షుడు మేడి సంతోష్, గట్టు రమేష్, గట్టు శ్రీనివాస్, పరుశరాములు, మత్స్యగిరి, ఉపేందర్, అశోక్, నరేందర్, సైదులు, రవి, శివ, ముస్కు స్వామి, తదితరులు

# ఎర్ర పూల తోటలా మారిన రామన్నపేట

**సిపియం అభ్యర్థి జహంగీర్ గెలుపు కోసం కథం తొక్కిన కార్యకర్తలు సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : పేదల కష్టం తెలిసిన నిబద్ధతగల నాయకుడు జహంగీర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. భువనగిరి పార్లమెంటు సిపియం అభ్యర్థి జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ సిపియం ఆద్వర్యంలో బారీ రోడ్ షో నిర్వహించడం జరిగింది. ప్రజానాట్యమండలి కళాకారుల డప్పు, కోలాటం కళారూపాలతో ఆటా-పాటలతో ఊత్సాహపూరితంగా జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ దేశంలో ప్రత్యేకమైన పరిస్థితుల్లో పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.దేశంలో పాలన కొనసాగించిన బిజేపి ఫాసిస్టు విధానాలను అవలంబిస్తూ దేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీసే కుట్ర పన్నుతుందన్నారు. మమ్మల్ని గెలిపిస్తే రాజ్యాంగాన్ని మారు-స్తామని బహిరంగంగానే చెప్పడం దేశం ప్రమాదంలోకి వెలుతుందనటానికి దిక్సుచి అన్నారు.బిజేపియేతర ప్రభుత్వాలను రాజ్యాంగ సంస్థలను ఉపయోగించుకుని బయభ్రాంతులకు గురిచేస్తూ జైళ్ళకు పంపుతూ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూందన్నారు.బిజేపి ప్రమాదాన్ని ప్రజలు పసిగట్టకపోతే దేశం అందకారంలోకి పోతుందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రజలను అందకారంలోకి నేడుతుందన్నారు.మతం పేరుతో ప్రజల మద్య వైషమ్యాలు రేపుతు మైనారిటీలను ద్వితియ శ్రేణి పౌరులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుంది.రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలతో ఆదాని,అంబానిలకు దేశ సంపదను దారాదత్తం చేస్తుంది. ప్రజా వ్యతిరేక విధానాలుఅవలంబించే బిజేపిని ఎండగట్టేందుకు ప్రస్తుతం



పార్లమెంటులో కమ్యూనిస్టుల అవసరం ఉన్నది. బిజేపిని నిలువరించే బాద్యత సిపియం భుజాలపై ఎత్తుకుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టుల ప్రాభల్యం ఉన్న భువనగిరి పార్లమెంటుకు గత 35 సం,ప్రజా ఉద్యమంలో ఉన్న జహంగీర్ ను సిపియం అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది.నిస్వార్థంగా,నిజాయితీగా ప్రజల కోసం పని చేసే జహంగీర్ ను డబ్బు సంచులతో వచ్చిన ఇతర అభ్యర్థులను ప్రజలు గమనించి ఓటు వేసి గెలిపించాలన్నారు. జహంగీర్ గెలుపుతోనే రామన్నపేట ప్రాంత అభివృద్ధి గత దశాబ్దాలుగా అభివృద్ధిలో వెనకబాటుకు గురవుతున్న రామన్నపేటను ఈ ప్రాంత సమస్యలు తెలిసిన జహంగీర్ తోనే సాధ్యం అని సిపియం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. గతంలో రామన్నపేట నియోజకవర్గంగా ఉండి అనేక డివిజనల్ ప్రభుత్వ ఆఫీసులు ఉన్నా ప్రస్తుతం ఒక్కొక్కటీ మాయం అవుతున్నాయన్నారు.ప్రభుత్వ ఆసపత్రి 50 సం. దాటి శిధిలావస్థకు చేరింది. ముప్పై మంది డాక్టర్లకు ముగ్గురు కూడా లేరు అనేక సమస్యలతో సతమతమవుతున్న ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే జహంగీర్ గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి,పైళ్ళ ఆషయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి,కల్లూరి మల్లేషం,ఆనగంటి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,నాయకులు కూరెళ్ళ నర్సింహ్మాచారి,మామిడి వెంకట్ రెడ్డి,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేములఆనంద్,జిల్లా అధ్యక్షులు గంటేపాక శివ కుమార్,వైస్ యంపిపి నాగటి ఉపేందర్,బోయిని ఆనంద్,గాదె నరేందర్,మీర్ ఖిజా అలి,కల్లూరి నగేష్,కందులహనుమంతు,నీల అయిలయ్య,యండి రషిద్,జంపాల

# మల్కాజ్గిరిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం: ఉదారి సత్యనారాయణ యాదవ్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజ్గిరి లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తున్నామని ఉదారి సత్యనారాయణ యాదవ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజ్గిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సోమవారం వాణి నగర్ లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉదాహరి సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సైనికుల పనిచేసి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సిరిగిరి రాజు, వెంకట్ ముదిరాజ్, అంజలి, కవిత, చక్రవర్తి, సరిత, రాజ్యం, శ్రావణి ,షర్మిల, లాస్య,



# కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం :కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని కస్తూర్బా నగర్,జవహర్ నగర్ ఏరియాలలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఎం పి అభ్యర్థిపట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతు గా ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటిటింకి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది ఈకార్యక్రమంలో ఉమేష్ సింగ్,బి కే, శ్రీనివాన్, నత్యమూర్తి, బాబు, నత్యనారాయణ, బ్రమ్మయ్య,వెంకు,జలెందర్ రెడ్డి,రత్నభూషణ్ రావు,కృష్ణం రాజు,బ్రమ్మ చారి,శంకర్ రావు,శ్యామ్ రావు, గద్వాల జ్యోతి,పద్మా,ఉపేందర్,కిషోర్,రాము,తదితరులు పాల్గొన్నారు

# నీటి సమస్య పరిష్కరించకుంటే కలెక్టరేట్ ను ముట్టడిస్తాం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి సదాశివపేట పట్టణాలలో మరియు మండల ప్రాంతాలలో మంచినీటి సమస్యతో ప్రజలు ప్రతిరోజు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ విలేజ్ లో కూడా ఇలాంటి తాగునీటి సమస్య పది సంవత్సరాలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నీటి సమస్య వచ్చిందని ఆరోపించారు రేపటిలోగా సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# 50 కుటుంబాలు వైసీపీని టిడిపికి మద్దతు తెలిపినారు



బాపట్ల జిల్లా, చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : కొల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం పంచాయతీ నుండి వైసిపి పార్టీ 50 కుటుంబాలు ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతు తెలియజేసి తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగింది. వారికి కొండయ్య కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారిని కోరడం జరిగింది. టిడిపి కండువా కప్పుకున్న టిడిపి కార్యకర్తలు మాట్లాడుతూ మేమంతా కలిసి చీరాలలో మాలకొండయ్యను గెలిపించుకొని వలన చీరాల అభివృద్ధి చెందుతుంది అదేవిధంగా తెలుగుదేశం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కోసం మేమందరం కృషి చేస్తామని తెలియజేసినారు

# డోర్ టు డోర్ క్యాంపెనింగ్ నిర్వహించిన మాలకొండయ్య



బాపట్ల జిల్లా, చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చీరాల మున్సిపాలిటీ ఆర్ఆర్ రోడ్ బెస్త పాలెం కొట్లబజార్ నందు డోర్ టు డోర్ క్యాంపెనింగ్ నిర్వహించిన చీరాల తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య రానున్న ఎన్నికలలో చీరాలలో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను మరియు బీసీ డెకరేషన్ ద్వారా వచ్చు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు, ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను చీరాల ఎమ్మెల్యే గా, మరియు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు, ఎం ఆర్ ఎఫ్ రమేష్, తుపాకుల రఘునాథ్ బాబు కొంద్రు రత్నబాబు మరియు తెదేపా బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



బాపట్ల జిల్లా, చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : పదవ తరగతి పూర్తి చేసిన 22సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశంతో కలుసుకున్నారు. వివరాలలోకి వెళితే ఇపురుపాలెం జెడ్పీ హైస్కూల్ లో 2001-2002 సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తరువాత మళ్ళీ అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవాలని తన స్నేహితులందరూ ఒకే వేదికపైకి రావాలని ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు..తమ జీవితం ఎలా వుందో ఒకరికొకరు వ్యక్తిగత, వృత్తిగత విషయాలు పంచుకున్నారు.అనంతరం ఆత్మీయ విందుతో సమావేశాన్ని ముగించారు .ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడపడంలో పూర్వ విద్యార్థులు తులసిదేవి, ప్రసన్న, చిరంజీవి, మూసా, దావుద్ వల్లి, శ్రీను, షరీఫ్, నరేష్, జయప్రకాష్, కల్యాణి, బాలాజీ, గోవర్దన్, ప్రముఖ పాత్ర వహించగా ఉపాధ్యాయులు తులసి కుమారి, విశాలాక్షి, రత్నావళి, వీరాంజనేయులు, శివాజీ, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, ఉదయ్ భాస్కర్, శ్రీనివాసరావు, జయరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కొటార్మూర్ దేవాంగ సంఘ సభ్యులు



ఆర్మూర్ మే 06, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని కోటర్మూర్ దేవాంగ సంఘం సభ్యులు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి దేవాంగ సంఘం అధ్యక్షులు వేల్పూర్ రాకేష్,దేవాంగ సంఘం ఉప అధ్యక్షులు గడ్డి కార్తిక్,అకౌంటెంట్ పిట్టల హరి, గైని చిన్న గంగధర్,పసుపుల రమణ,గడ్డి రాహుల్,దొంద నాగ రాములు, తొగర్ల రవి(టైలర్) కాంగ్రెస్ పార్టీలోకి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో జాయిన్ కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్ మురళి, దేరా మోహన్ ,మామిడిపల్లి మాజీ సర్పంచ్ మారుతి రెడ్డి , గుపాల భుపెందర్,చిట్టి రెడ్డి ,శ్యామ్, బుజ్జి రెడ్డి పాల్గొన్నారు.

# తెలుగుదేశం కూటమితో విజయం సాధిస్తుంది. వేగేశన నరేంద్ర వర్మ





బాపట్ల జిల్లా, బాపట్ల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల తేదీ దగ్గర పడేకొద్దీ ప్రచారం చివరి దశకు చేరుకుంటోంది. ఈ క్రమంలో తేదేపా కూటమి పార్టీ శ్రేణుల్లో రోజు రోజుకీ ఉత్సాహం తారా స్థాయికి చేరుకుంటోంది. నాలుగు పర్యాయాలు బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం విజయం సాధించకపోవడంతో ఈ సారి ఎలాగైనా? భారీ మెజారిటీతో తెలుగు దేశం కూటమి విజయం సాధించాలనే పట్టుదలతో ఇటు నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో తమదైన శైలిలో దూసుకుపోతున్నారు. ప్రతి ఒక్కరినీ సైకిల్ గుర్తుకి ఓటెయ్యాలని సైకిల్ గుర్తుకి ఓటేస్తే, తద్వారా భవిష్యత్తులో జరిగే ప్రయోజనాల గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. యువకులే కాకుండా, వృద్ధులు, మహిళలు కూడా వేగేశన నరేంద్ర వర్మ రాజు కి తమ మద్ధతును తెలుపుతూ ఎండను సైతం లెక్క చెయ్యకుండా రోడ్లపైకొచ్చి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. అదే విధంగా బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు తాను గెలిస్తే, బాపట్ల నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి చేస్తానన్న విషయాన్ని ప్రజలకు చెప్తూ, ప్రత్యర్థులపై విమర్శలు చేయకుండా ప్రజాప్రయోజన రాజకీయాలే ముఖ్యమని అభివృద్ధి కోసమే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, పారదర్శక పాలనే లక్ష్యంగా, బాపట్లను ప్రగతి మార్గంలో నడిపించేందుకు తానేం చేస్తానో చెప్తూ ప్రచారంలో వినూత్న ఒరవడికి తన దైన శైలిలో శ్రీకారం చుట్టారు, వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఒక పారిశ్రామిక వేత్తగా, వ్యాపార వేత్తగా, ఒక సామాజిక కార్యకర్తగా ప్రజలతో ప్రత్యేక అనుబంధం కలిగిన వ్యక్తిగా, పలు సేవాకార్యక్రమాలతో పదేళ్లుగా ప్రజల మధ్యనే ఉంటూ నిరుపేదలకు ఆకలి, దప్పికలను తీరుస్తూ కష్టమంటే నేనున్నానంటూ ముందుకు వచ్చే నరేంద్ర వర్మ రాజుకే తమ ఓటు అంటూ ప్రజలు బహిరంగంగా ముందుకు రావడం చూస్తుంటే? ప్రజలెప్పుడూ ధర్మం పక్షానే ఉంటారన్న విషయం మరోసారి బాపట్ల నియోజకవర్గ విషయంలో తేటతెల్లం కాబోతుందని అర్ధమవుతోంది. ఇక ప్రచార విషయానికొస్తే? బాపట్ల పట్టణంలోని 34, 29, 28, 27 వార్డుల్లో వేగేశన నరేంద్ర వర్మ రాజు విస్తృత ప్రచారం చేశారు. వెళ్లిన ప్రతిచోటా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మరాజు కి బ్రహ్మరథం పట్టారు, మహిళలు మంగళహారుతులిస్తూ, విజయతిలకాలను దిద్దుతూ వెళ్లిన ప్రతిచోటా ఆయనకు ఘణస్వాగతం పలికారు. వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ గురించి వివరించారు. స్థానిక సమస్యలపై ఆయనమాట్లాడుతూ తాగునీరు, వీధిలైట్లు, మురుగు కాలువల ప్రక్షాళన, దోమల నివారణ మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. బాపట్ల ప్రాంతం అభివృద్ధి చెందాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఎన్డీఏ రూపొందించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. బాపట్ల జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ, టీడీపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్ర మాదిగలను మోసం చేసిన జగన్ మందా కృష్ణ మాదిగ.



ఆలూరు మే 06 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మందా కృష్ణ మాదిగ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన మాదిగ జాతికి ఎనలేని మోసం చేశాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయడానికి తూతూ మంత్రంగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి దానిని కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నారని అన్నారు. ప్రస్తుత ఎన్నికలలో మన జాతికి 10 సీట్లు మాత్రమే కేటాయించి మిగిలిన సీట్లన్నీ రెడ్డి సామాజిక వర్గం అగ్రవర్ణాలవారికి కేటాయించిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారి దక్కుతుందన్నారు. మన జాతికి చేసిన మోసాన్ని మనం ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన దళితులకు సూచించారు. ఏది ఏమైనా ప్రతి మాదిగ బిడ్డ ఒక సైనికుడిలా పోరాడి రాబోవు ఎన్నికలలో ఆలూరు నుండి వీరభద్ర గౌడ్ మరియు పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా మాదిగ జాతి ముందు ఉండాలని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఎస్సీ వర్గీకరణ జరుగుతుంది మన మాదిగ జాతికి న్యాయం జరుగుతుంది ప్రతి ఉద్యోగంలో మన బిడ్డలకు సముచిత స్థానం కలుగుతుందని ఆయన అన్నారు. అనంతరం వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండా గా ఎస్సీ వర్గీకరణ చేయడానికి కంకణం కట్టుకుంటామని ఆయన అన్నారు. ఇదంతా చేయవలసింది ఒకటే మీ సమీప బంధువులకు మీ కుటుంబ సభ్యులకు తెలియజేసి సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయించి మమ్మల్ని గెలిపించి శాసనసభ పంపాల్సిన బాధ్యత మీపై ఉంది మిమ్ములను ఆదుకునే బాధ్యత మాపై ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు సుభాష్ చంద్రబోస్ మాదిగ, ముత్యాల గాదిలింగ మాదిగ, నరసన్న మాదిగ, మరియు వందలాది మంది మాదిగ బిడ్డలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంబేడ్కర్ పూలే సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వరరావు



వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో అంబేద్కర్ పూలే సేవ సమితి కార్యాలయం లో సోమవారం రోజు అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం ప్రధాన కార్యదర్శి వై పండరీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, డివిజన్ నర్సింలు ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వరరావు మరియు జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ గౌస్ చిస్తి ను నియమిస్తూ పత్రికా ప్రకటన తెలపడం జరిగింది, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం ప్రధాన కార్యదర్శి పండరి జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, మాట్లాడుతూ, మండలం పరిధిలో ప్రతి గ్రామాల్లో లోని విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. నూతనంగా నియమకమైన అంబెద్కర్ పూలే సేవ సమితి మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వరరావు మరియు జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ గౌస్ చిస్తి నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలం పరిధిలో మహిళ, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా, అంబెద్కర్ పూలె సేవా సమితి యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది

# కుల వృత్తులకు అధిక ప్రాధాన్యతనిస్తా!

**మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి భారత సుదర్శన్**

ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్: సమాజంలో కుల వృత్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తే సమాజం ఎంతో అభివృద్ధిని సాధిస్తుందని మల్కాజిగిరి పార్లమెంట్ స్వతంత్ర ఎంపి అభ్యర్థి భారత సుదర్శన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఈస్ట్ బాలాజీహిల్స్, సాయిరాం నగర్ కాలనీల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి భారత సుదర్శన్ మాట్లాడుతూ.. కుల వృత్తుల ప్రోత్సాహంతో నిరుద్యోగాన్ని తగ్గించవచ్చన్నారు. కుల వృత్తులు చేస్తున్న సామాన్యులకు దక్కాల్సిన గౌరవం మన సమాజంలో దక్కకపోవడం బాధాకరమన్నారు. సామాన్యులు చట్టసభలకు ఎన్నికైనప్పుడే పేద,మధ్య తరగతి, బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆకాంక్షలునెరవేరుతాయన్నారు. ఈ సందర్భంగా నాయకుల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అంకెపల్లి పరశురామ్ ను కలిసి సుదర్శన్ మద్దతు కోరారు. తనను గెలిపిస్తే నాయీ బ్రాహ్మణులకు ఆధునిక వసతులతో కమ్యూనిటీ హాల్ ను నిర్మిస్తున్నానన్నారు. మల్కాజిగిరి ఎంపి ఎన్నికల్లో



'గాజులు' గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని భారత సుదర్శన్ ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో ఇప్పకాయల ప్రకాష్ నేత, వెంకటయ్య, ప్రజా సంఘాల నేతలు పుల్లూరి శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సభా ప్రాంగణమును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

ఖమ్మం వాస్తవ తెలంగాణ: కామేపల్లి మండలం కొత్త లింగాల ఎక్స్ రోడ్లోసాయంత్రం జరగబోయే సభ ప్రాంగణమును పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి గారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి గారు కామేపల్లి మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి గారుకామేపల్లి మండల కమిటీ సభ ప్రాంగణమును పరిశీలించడం జరిగినదిలి



# మా సినిమా అవార్డు విన్నర్ కథ

హైదరాబాద్ మే వాస్తవ తెలంగాణ న్యూస్ : సమాజానికి, అభిరుచి గల నిర్మాత శివ రెవిడాల సారథ్యంలో తెరకెక్కుతున్న ద





విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు చక్కటి సందేశం అందించే వినూత్న కథతో మాబ్యానర్ లో "ద స్కూల్" ( ప్లేస్ అఫ్ లెర్నింగ్ ) సినిమా రూపొందిస్తున్నట్లు ఎల్ ఎన్ క్రియేషన్స్ నిర్మాత శివ రెమిడాల అన్నారు. ఎల్ ఎన్ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ద స్కూల్ సినిమా ముహూర్తం ఆదివారం ఫిలింనగర్ లోని ఫిల్మ్ ఛాంబర్ లో ప్రముఖ సినీనటులు ఆర్కె భగవాన్, రాజా రవీంద్ర సమక్షంలో ప్రారంభించారు. రాజా రవీంద్ర క్లాప్ పుట్టగా ఆర్కే భగవాన్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న సినిమాల తోనే సమాజానికి మంచి సందేశం ప్రజలలోకి వెళుతుందన్నారు. నటుడు ఆర్కే భగవాన్ మాట్లాడుతూ మంచి సందేశాత్మక చిత్రంగా ద స్కూల్ నిలవాలని ఆకాంక్షించారు. మరో నటుడు రాజా రవీంద్ర మాట్లాడుతూ మంచి స్కూల్ విజయవంతం కావాలని ప్రజలకు సందేశాత్మకంగా సినిమా ఉండాలని సూచించారు. దర్శకుడు వాల్మీకి మాట్లాడుతూ విభిన్నమైన కథాంశంతో ద స్కూల్ తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు మదర్స్ డే సందర్భంగా ఎల్ఎన్ క్రియేషన్స్ రూపొందించిన అమ్మసాంగ్ ను వారు ఆవిష్కరించి తిలకించారు. నటీనటుల ఎంపిక తో పాటు అనుభవం కలిగిన సాంకేతిక నిపుణులతో నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చిత్ర హీరో ప్రిన్స్ నవీద్ ఖాన్, హీరోయిన్ స్నేహ, సీనియర్ నిర్మాత రమేష్ పుప్పాల, విజయ్ ఠాగూర్, రాజేష్ రాథోడ్, దామూరి హరి, వైవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 1. దర్శక నిర్మాతలకు స్క్రిప్ట్ అందిస్తున్న భగవాన్, రాజా రవీంద్ర 2. నటి నటులతో దర్శక నిర్మాత

# గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదగా కలిసిన కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్



కూసుమంచి వాస్తవ తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారిని ఖమ్మంలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసినా కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ ఇటీవల కాలంలో పొంగులేటి బ్రదర్స్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసాయం రఘురాం రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ పార్టీలో జాయిన్ అయిన సందర్భంగా ఈరోజు మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేసి భారీ మెజార్టీగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ జూకురి గోపాలరావు గారు రైతు సమన్వయ సమితి కూసుమంచి మండల మాజీ అధ్యక్షులు బానోత్ రాము కుమార్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం మాజీ ఎంపిటీసీ బానోత్ పద్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అంబేడ్కర్ పూలే సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వరరావు

వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో అంబేద్కర్ పూలే సేవ సమితి కార్యాలయం లో సోమవారం రోజు అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం ప్రధాన కార్యదర్శి వై పండరీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, డివిజన్ నర్సింలు ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వరరావు మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ గౌస్ చిస్తి ను నియమిస్తూ పత్రికా ప్రకటన తెలపడం జరిగింది, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం ప్రధాన కార్యదర్శి పండరి జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, మాట్లాడుతూ, మండలం పరిధిలో ప్రతి గ్రామాల్లో లోని విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. నూతనంగా నియమకమైన అంబెడ్కర్ పూలే సేవ సమితి మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వరరావు మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ గౌస్ చిస్తి నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలం పరిధిలో మహిళ, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా, అంబెడ్కర్ పూలె సేవా సమితి యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.





# జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ భారీ మెజారిటీతో గెలిపిద్దాం

**డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి**
**ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్**

వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గోసయ్ పల్లి గ్రామంలో ప్రచారం ప్రారంభం చెసి ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని 4 నెలలో 5 గ్యారంటీ లు నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అని తెలిపారు. . బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వం హోగులు హోర్భటలకు మాత్రమే పని చేయడం జరుగుతుంది అని కానీ నారాయణఖేడ్లో జోడు ఎద్దులాగా డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి ఎమ్మెల్యే గారు.ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గారు ఉంటారని వారు తెలిపారు.అభివృద్ధికి ఓటు వేసి నారాయణఖేడ్ ను అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. శివరాథోడ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.



మండలం పార్టీ అధ్యక్షులు.మనీష్ పాటిల్. పోచయ్య.గ్రామం మండలం నేతలు. యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు

# పేదల పెన్నిధి జాహంగీర్‌నూ గెలిపించండి

రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ లిపార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సిపిఎం అభ్యర్థి పేదల పెన్నిధి ఎండి .జాహంగీర్ గెలిపించాలని

సిపిఎం మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు .జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి భావడ్ల పెల్లి బాలరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిరె సోములు ఇంటింటి ప్రచారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి కొట్లాడే వారికి అవకాశం ఇవ్వాలని కుల మతాల పేరుతో ఓట్లు అడిగే వారిని.డబ్బులతో ఓట్లు కొనే మతోన్మాద బిజెపిని అవకాశవాద పార్టీలను ఓడించి పేదల పక్షాన నిలబడి కొట్లాడే భువనగిరి సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గాదె నరేందర్, పిట్టల



శీను, బొల్లా ఎంకన్న, గొరిగే మల్లేశం, ఆముదా ఆంజనేయులు, ఏం

# మామగారు మాటిచ్చా అంటే శాసనమే ఆశ్రిత మా మామగారు మాటిచ్చారంటే శాసనమే




**– సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత**

ఖమ్మం,వాస్తవ తెలంగాణ : మా మామయ్య రఘురాం రెడ్డి గారు చాలా పట్టుదల గలవారు. ఏదైనా పని మొదలుపెట్టారంటే.. 100% దానిని పూర్తి చేస్తారు. ఆయన మాటిచ్చారంటే అది..కచ్చితంగా అవుతుంది" అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పెద్దకోడలు, సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత అన్నారు. సోమవారం నగరంలోని ప్రసాద్ హైట్స్ రెసిడెన్సీ అసోసియేషన్ సమావేశానికి హాజరై.. మాట్లాడారు. నిత్యం ప్రజా సేవ చేయాలని మామగారు ఆలోచిస్తున్నారని.. అందరూ ఓటు వేసి మెజారిటీ అందించాలని కోరారు.

# బిజెపి నాయకులు ఇంటింటికి ప్రచారం



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఇంటింటికి ప్రచారం చేపట్టారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారిఓటర్లను అభ్యర్థించారు. రామన్నపేట అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజలను నిలువెత్తు మోసం చేసిందన్నారు. బిజెపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్కూరి బిక్షపతి,కొమ్ము యాదయ్య,సిందం లింగయ్య,కూనూరు సుధాకర్,నకిరేకంటి సుదర్శన్,గొరిగి బీరప్ప,ఎదగాని రాజు,నకిరేకంటి రవి,కట్కూరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే దిశ నిర్దేశకుడు ఖమ్మం బి ఆర్ఎస్ పార్టీ ఎంపీ నామా

**ప్రజలకే నా జీవితం అంకితం**

కూసుమంచి వాస్తవ తెలంగాణ: కార్యకర్తలే దిశా నిర్దేశకులు... వారి ఆశీస్సులు..ప్రజల దీవెనలతో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అద్భుత విజయంతో చరిత్ర తిరగ రాయబోతున్నామని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముదిగొండ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నామ గారు నిర్వహించిన రోడ్డు షోకు ప్రజలు బ్రహ్మ రథం పట్టి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ



ప్రజలే దేవుళ్ళు... వారి సేవకే నా జీవితం అంకితం...25 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నా... వారి మధ్యలో ఉంటూ వారి సేవే పరమావధిగా పని చేస్తూ అండగా ఉంటున్నానని నామ పేర్కొన్నారు.తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఖమ్మం జిల్లా ప్రజలతోనే మమేకమై ఉ ంటానని చెప్పారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏకష్టమొచ్చినా కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నానని, అలాగే తనను కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ జిల్లా రైతు బిడ్డను... పిలిస్తే పలుకుతాను...24 గంటలు నా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు వెళ్లి తెలంగాణా, జిల్లా ప్రయోజనాలు కోసం కేంద్రంతో కొట్లాడానని చెప్పారు. రైతు కు అండగా ఉండి,కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పోరాడి, తిప్పి కొట్టానని చెప్పారు.తాను ఎక్కడున్నా తన జిల్లా ప్రజల కోసమే తన ప్రాణం తాపత్రయ పడుతుందని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటున్న తనను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఓటు అడగడానికి వస్తున్న కాంగ్రెస్ వారిని ప్రజలు హామీల పై నిలదీయాలని, ఎందుకు మోసం చేశారో చెప్పాలని గర్జించాలని నామ అన్నారు.ఈ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మచ్చలేని నీతిమంతుడు నామ నాగేశ్వరరావు జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. అజాత శత్రువు నామ అని, ఆయన్ని గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, దుర్గ, బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ నామాల చరిత్రకు శాసనాలు ఆధారాలు



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : శాసనాలు, పురావస్తు ఆధారాలే గ్రామ నామాల చరిత్రను నిర్మిస్తాయని ప్రముఖ గ్రామ నామాల పరిశోధకుడు డాక్టర్ మండల స్వామి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో ఉన్న రుద్రమదేవి మరణ ప్రస్తావన ఉ న్న శాసనాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండల స్వామి మాట్లాడుతూ చారిత్రకంగా చందుపట్ల గ్రామం ఎంతో సుప్రసిద్ధమైనది అన్నారు. ఈ గ్రామ చరిత్రను ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉ ందన్నారు. రుద్రమదేవి శాసనాన్ని వెలుగులోకి తీసుకురావడానికి కృషిచేసిన గ్రామానికి చెందిన యువ పరిశోధకుడు డాక్టర్ టంగుటూరి సైదులును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సృజన సాహితీ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, ప్రముఖ పరిశోధకుడు కనకటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



కూసుమంచి వాస్తవ తెలంగాణ:డాక్టర్..మద్దినేని పవన్ కృష్ణ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వ-రరావు ది.06.05.2024 కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఇటీవల మరణించిన డాక్టర్..పవన్ కృష్ణ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028